TELTEL12349

# మన సాక్షి
## గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440




RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 10 | 28- 3 - 2024 గురువారం | పేజీలు : 6 | వెల.4/-

# తెలంగాణలో జురాసిక్ పార్క్

### రాక్షస బల్లులు ఆవాసం



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** లక్షల సంవత్సరాలకు నిలయంగా, ప్రాచీన నాగరికతకు కేంద్ర బిందువుగా తెలంగాణలోని అనేక ప్రాంతాలు పురావస్తు పరిశోధనల్లో వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రాణహిత నదీ తీరం ప్రపంచంలోని ప్రాచీన చరిత్ర ప్రపంచాన్ని ఆలోచింపజేస్తోంది. ఈ తీర ప్రాంతాల్లో విదేశీయులు నిత్యం పరిశోధనలు చేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర పురావస్తు శాఖ అనుమతితో అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఈజిప్టు దేశాల చరిత్ర పరిశోధకులు ఈ ప్రాంతాల్లో పరిశోధనలు చేసి జురాసిక్ యుగం నాటి చరిత్ర ఇక్కడ దాగి ఉందని నిర్ధారించారు.

**శిలాజాలల్లో ఎన్నో వెరైటీస్ లభ్యం..**

ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాలు రాక్షస బల్లులకు ఆవాసాలుగా ఉండేవని తెలుస్తోంది. చరిత్ర కారులు ఇక్కడ చేసిన పరిశోధన ఫలితంగానే 160 మిలియన్ల సంవత్సరాల క్రితం నాటి రాక్షస బల్లుల అవశేషాలు ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతంలోని వేమనపల్లిలో కనుగొన్నారు. ఈ రాక్షస బల్లి కళేబరం ప్రస్తుతం బిర్లా సైన్స్ మ్యూజియంలో చూడవచ్చు. అయితే.. అంతకు పూర్వం నాటి ఆనవాళ్లు కూడా ఇక్కడ ఉన్నట్లు పురావస్తు పరిశోధకులు గుర్తించారు. తెలంగాణలోని కోటపల్లి, వేమనపల్లి, నీల్వాయి, బొప్పారం, ఆసిఫాబాద్, మేడారం ప్రాంతాల్లో రాక్షస బల్లులు నడియాడిన ప్రాంతాలు అనేకం ఉన్నట్లు చరిత్ర కారులు గుర్తించారు. రాక్షస బల్లుల భారీ ఎముకలు బొప్పారం ప్రాంతంలోని వ్యవసాయ బావుల దగ్గర బట్టలు ఉచికేందుకు బండలుగా ఉపయోగిస్తున్నారు. ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాల్లో లక్షల సంవత్సరాల నాటి వృక్ష, జంతు శిలాజాలాలు లభ్యం అవుతున్నాయి. ఇక్కడ దొరికిన శిలాజాలాల్లో నత్త గుల్లలు, చేపలు, తాబేళ్లతో పాటు వృక్షశిలాజాలు ఉన్నట్లు చరిత్ర కారులు గుర్తించారు.

**ఆదిమానవుల అవశేషాలు..**

ప్రాణహిత నదీ ప్రాంతంలో లభించిన వృక్ష శిలాజాలాలపై లక్నోలోని బీర్బల్ సాహ్నీ ఇన్స్టూట్ ఆఫ్‌పేలియ సైన్స్ లో విస్తృతంగా పరిశోధనలు జరిగుతున్నాయి. ఈ ప్రాతంతాల్లోనే జైన, బౌద్ధ స్థూపాలు, ఆదిమానవుల అవశేషాలు కూడా లభించాయి. ఇక్కడ ఫాజిల్ టూరిజంతో పాటు అడ్వేంచర్ టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర పర్యాటక శాఖ ప్రత్యేక డీపీఆర్ రూపొందించింది. మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాల్లోని రాక్షస బల్లుల శిలాజాలతో ఉభయ రాష్ట్రాల సరిహద్దుల్లో ప్రత్యేక పార్కు ఏర్పాటు చేసే ఆలోచనల్లో కేంద్ర పర్యాటక శాఖ ఉన్నట్లు సమాచారం. తొలుత ఇక్కడ ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ కాలంలో తలాయి గ్రామసరిహద్దుల్లో పురావస్తు పరిశోధనలు జరిపి జురాసిక్ యుగం నాటి అవశేషాలను ప్రపంచానికి చాటారు.

**జురాసిక్ పార్క్ అభివృద్ధి కోసం ప్రణాళికలు**

కేంద్ర రాష్ట్ర పురావస్తు శాఖ ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాల్లో విస్తృతంగా పరిశోధనలు చేసి జురాసిక్ పార్క్ అభివృద్ధికోసం కేంద్రదానికి నివేదికలు పంపింది. అయితే.. రాష్ట్ర విభజన తర్వాత మారిన పరిస్థితుల్లో ఇది కాస్త లేట్ అయ్యింది. ఇటీవల కేంద్రపు రావస్తు శాఖ ఇక్కడ పరిశోధనలు చేసి నివేదిక రూపొందించింది. తెలంగాణలో రాక్షస బల్లులు సంచరించిన అనేక ప్రాంతాల్లో ప్రాణహిత పరివాహక ప్రాంతాలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. ఇక్కడ జురాసిక్ పార్క్ అభివృద్ధి చేస్తే ప్రపంచ దేశాలు ప్రాణహిత పరివాహక ప్రాంతం వైపు దృష్టి సారిస్తాయి. ఇప్పటికే ఈజిప్ట్ తదితర దేశాల పరిశోధకులు ఇక్కడ పరిశోధనలు చేపట్టారు.

– ప్రొఫెసర్ చెన్నారెడ్డి, పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్

# రాములోరి కల్యాణం



- ఒంటిమిట్ట రెడీ
- ఏప్రిల్ 16 నుంచి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు
- 17న శ్రీరామ నవమి పర్వదినం
- 22న సీతా రాముల కల్యాణోత్సవం
- 23న రథోత్సవం
- ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష
- టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలోని కోదండరామ స్వామి ఆలయంలో ఏప్రిల్‌లో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఏప్రిల్ 17 నుంచి 25వ తేదీ వరకూ ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22వ తేదీ సాయంత్రం 6.30నుంచి రాత్రి 8.30 గంటల వరకు సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం వెల్లడించారు.

**ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**

ఒంటిమిట్ట రాములవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ జేఈవో కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశిల్, జిల్లా యంత్రాంగంతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా.. సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ప్రధానంగా ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో.. ఎక్కడా మోడల్ కోడ్ ఉల్లంఘన జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అదేశలు జారీ చేశారు. ఈ విషయంలో టీటీడీ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**ఏప్రిల్ 22న రాములోరి కల్యాణం..**

ఏప్రిల్ 22వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు సీఎం, గవర్నర్ తదితర ప్రముఖులు వచ్చే అవకాశం ఉంది. భక్తులు పెద్ద ఎత్తున రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ మేరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇన్‌చార్జిగా నియమిస్తామన్నారు. ప్రసాదాల కౌంటర్ల వద్ద ఎక్కడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలు..**

- ఏప్రిల్ 16న సాయంత్రం అంకురార్పణ
- 17వ తేదీన ఉదయం ధ్వజారోహణం (మీథున లగ్నం) సాయంత్రం శేష వాహన సేవ
- 18న ఉదయం వేణుగానాలంకారము, సాయంత్రం హంస వాహన సేవ
- 19న ఉదయం వటపత్రశాయి అలంకారము, సాయంత్రం సింహ వాహన సేవ
- 20న ఉదయం నవనీత కృష్ణాలంకారము, సాయంత్రం హనుమత్సేవ
- 21న ఉదయం మోహినీ అలంకారము, సాయంత్రం గరుడసేవ
- 22న ఉదయం శివధనుర్భంగాలంకారము, సాయంత్రం కళ్యాణోత్సవము(సా.6.30 రా.8.30) / గజవాహనము
- 23న ఉదయం రథోత్సవం
- 24న ఉదయం కాళీయమర్ధనాలంకారము, సాయంత్రం అశ్వవాహన సేవ
- 25న ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం
- 26న సాయంత్రం పుష్పయాగం

# ఉగాది మహోత్సవాలు



- శ్రీశైలంలో భారీ ఏర్పాట్లు
- 6వ తేదీ నుంచి ప్రారంభం
- 10 తేదీ వరకూ వివిధ కార్యక్రమాలు
- ఉగాది ఉత్సవాల సమయంలో అలంకార దర్శనం
- స్పర్శ దర్శనాలు బంద్
- వెల్లడించిన ఆలయ అధికారులు

శ్రీశైలంలో ఏప్రిల్ ఆరో తేది నుంచి పదో తేది వరకు ఉగాది మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆలయ దేవస్థానం వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో కర్నాటక, మహారాష్ట్ర పాదయాత్ర భక్త బృందాలతో ఈవో పెద్దిరాజు సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు జరగబోయే మహోత్సవాల సమయంలో భక్తులందరికీ కేవలం అలంకార దర్శనం మాత్రమే ఉండనున్నట్లు తెలిపారు. ఇక .. భక్తుల సందర్శనార్థం బుధవారం నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు రోజుకు నాలుగు విడతలుగా స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించనున్నట్లు ఈవో పేర్కొన్నారు. స్వామివారి స్పర్శదర్శనం కోసం వెళ్లే భక్తులకు రూ.500 టిక్కెట్టును ఒక్కొక్క విడతలో 1500టిక్కెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉగాది ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీకి అనుగుణంగా క్షేత్రపరిధిలోని ఆలయంలోని ప్రదేశాలలో చలువపందిర్లు, మంచినీటి సౌకర్యం, శౌచాలయాలు, విద్యుత్ దీపాలు, వైద్యశిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

**స్వచ్ఛంద సేవకులకు పిలుపు**

ఉగాది ఉత్సవాల సమయంలో కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛంద సేవకుల సేవలను దేవస్థానం వినియోగించుకుంటుందని ఆలయ అధికారులు తెలిపారు. లాటరీ పద్ధతిలో స్వచ్ఛంద సేవా బృందాలకు ఆలయం, క్షేత్రపరిధిలోని ప్రదేశాలలో కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ స్వచ్ఛంద సేవకులు మార్చి 29 నుంచి ఏప్రిల్ పదో తేది వరకు ఈ సేవలను అందించాలన్నారు. స్వామివారి ఆలయం, ముఖ మండపం, నంది మండపం, ధ్వజస్తంభం, అమ్మవారి ఆలయం, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతిశీఘ్ర దర్శనం, ఉచిత క్యూలైన్, భక్తులు దర్శనానికి వేచి ఉండే క్యూ కాంప్లెక్స్, పుష్కరిణి, గంగా భవానీ స్నాన ఘట్టాలు, పాతాళ గంగ, హఠకేశ్వరం, సాక్షి గణపతి, లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాలు, అన్నదానం, వైద్యశాల, వంటి తదితర ప్రాంతాల్లో సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు.

# తాళపత్ర పరిరక్షణ దేశ వ్యాప్తంగా జరగాలి

- సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్
- తిరుపతిలోని వేద విశ్వవిద్యాలయం సందర్శన
- తాళపత్ర గ్రంధాలను పరిశీలించిన సిజెఐ



**తిరుపతి (రాయలసీమ ప్రభన్యూస్ బ్యూరో )** వేల సంవత్సరాల క్రితమే మహర్షులు, పెద్దలు ఎంతో విజ్ఞానాన్ని, శాస్త్ర సాంకేతిక అంశాలను నిక్షిప్తం చేసిన తాళపత్రాలను పరిరక్షించే కృషి దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ్ అన్నారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో వేద, వేదాంగా, ఆగమ, పురాణ, ఇతిహాస, న్యాయ , దర్శనాలకు సంబంధించిన తాళపత్రాల సంరక్షణ, డిజిటలైజేషన్ ప్రక్రియ, వాటి ప్రచురణలను ఆయన ఈరోజు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అత్యంత పురాతనమైన తాళపత్ర గ్రంథాలను గొప్పగాపరిరక్షిస్తున్నారని వేద విశ్వవిద్యాలయ నిర్వాహకులను ప్రశంసించారు.టీటీడీ ఇలాంటి వేద విశ్వవిద్యాలయాన్ని నడపటం, అందులో మన పురాతన సనాతన తాళపత్ర సంపదను సంరక్షించడం తనకు ఎంతో ఆనందం కలిగించిందని అన్నారు.

# మిస్ యూనివర్స్ పోటీలో సౌదీ సుందరి!

### ఇస్లామిక్ దేశం సంచలన నిర్ణయం




సౌదీ అరేబియా అధికారికంగా 'మిస్ యూనివర్స్' పోటీలో భాగమైంది. ఇస్లామిక్ దేశం తరపున మొట్టమొదటి ప్రతినిధిగా రూమీ అల్ఖహ్తానీ చరిత్ర సృష్టించింది. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్ ఆధ్వర్యంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుడుతున్న సౌదీ అరేబియా మరో అడుగు ముందుకు వేసింది. 27 ఏళ్ల మోడల్ అయిన రూమీ అల్ఖహ్తానీ తన ఇన్‌స్టాగ్రామ్ లో అంతర్జాతీయ అందాల పోటీలో దేశం నుండి పాల్గొనే మొదటి మహిళ తానే అని తెలియజేశారు. మిస్ యూనివర్స్ పోటీలో సౌదీ అరేబియా పాల్గొనడం ఇదే తొలిసారని రూమీ తెలిపారు.

**సౌదీ సంస్కృతి వారసత్వాన్ని చాటేందుకు..**

సౌదీ అరేబియా రాజధాని రియాద్‌కు చెందిన అల్ఖహ్తానీ కొన్ని వారాల క్రితం మలేషియాలో జరిగిన మిస్ అండ్ మిసెస్ గ్లోబల్ ఆసియన్‌లో ఇటీవల పాల్గొంది. "ప్రపంచ సంస్కృతుల గురించి తెలుసుకోవడం..సౌదీ సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అనుకుంటున్నాను" అని రూమీ అల్ఖహ్తానీ తెలిపారు. మిస్ సౌదీ అరేబియా కిరీటంతో పాటు, ఆమె మిస్ మిడిల్ ఈస్ట్ (సౌదీ అరేబియా), మిస్ అరబ్ వరల్డ్ పీస్ 2021, మిస్ ఉమెన్ (సౌదీ అరేబియా) టైటిళ్లను రూమీ ఇప్పటికే సొంతం చేసుకుంది. దేశానికి మిస్ యూనివర్స్ కిరీటం సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేసింది.



జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తో ఒంగోలు ఎంపీ, టీడీపీ నాయకులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి భేటీ అయ్యారు. మంగళగిరిలో బుధవారం ఒంగోలు నాయకుడు మాగుంట రాఘవ్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ ఈ భేటీలో పాల్గొన్నారు. తిరుపతి లోక్ సభ బీజేపీ అభ్యర్థి వరప్రసాద్ బుధవారం మధ్యాహ్నం పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళ సంఘాలు ఆర్థిక పురోగతి సాధించాలి





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా రచన మండల సమైఖ్య బచ్చన్నపేట స్త్రీశక్తి భవన్ కార్యాలయము లోఈసీ సమావేశము ఏపిఎంనాగేశ్వర్ రావు అద్వర్యములో ఎమ్మెస్ అధ్యక్షురాలు చైతన్య అధ్యక్ష తన సమావేశము నిర్వహించారు ఈ సమావేశములో ఏపిఎం అన్ని గ్రామైక్య సంఘాల అధ్యక్షులతో రివ్యూ మరియు ఏజండా ల గురించి వివరంగా చెప్పారు మొదలు సంఘాలు బాగా పని చేసి ఉండలి అప్పుడే గ్రమైక్య సంఘాలు మంచిగా ఉంటాయి అని చెప్పారుఅన్ని రకాల ఎన్.పి.ఏ లను చేల్లించలి అని చెప్పారు బ్యాంక్ లింకేజీ వంద శాతంఅచ్చువ్ మెంట్ అయిన గ్రమైక్య సంగలను పొగుడుచు మిగత గ్రామ సంఘాలు కూడా గ్రౌండింగ్ చేయాలని చెప్పారు. స్త్రినిది ఎన్ పి ఏ లేకుండా చేయాలని వివరంగా చెప్పారు.ఈ సమావేశంలో సెర్ప్ సిబ్బంది సి సి లు సందుల నర్సింహులు, విజయలక్ష్మి ,సత్యనారాయణ, తిరుమల మరియు మండల సమైక్య పాలక వర్గము కార్యదర్శి విజయశాంతి, కోశాధికారి, లత, సహాయకార్యదర్శి లలిత, ఉపాధ్యక్షురాలు శమిన్,అన్ని గ్రమైక్య సంఘాల అధ్యక్షులు గ సభ్యులు మండల సమైక్య అకౌంటెంట్ బంటు రవి కంప్యూటర్ ఆపరేటర్ క్రరె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

### విఎస్ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి



మనసాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేటమండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబ మైనటువంటి శ్రీ.శ్రే జిట్ట కొమురయ్య కలవ్వ దంపతుల రెండవ కుమార్తె జిట్ట శ్రీవాణి వివాహానికి వి ఎస్ ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి వాణిశ్రీ దంపతులు పుస్తెమెట్టలను అందజేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోనేటి స్వామికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళ్యాణ అనసూర్య చవాన్ నరేష్ యాదగిరి సోమిరెడ్డి అన్వర్ యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనుంజయ్ కుమార్ కోనేటి నరేష్ యోగి శ్రీకాంత్ సాయి మహేష్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

# మర్కుక్ ప్రభుత్వ దవాఖానను సందర్శించిన జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్



మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 27

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పి హెచ్ సీ ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ హాస్పిటల్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇకపై ప్రతీ పి హెచ్ సీలో ఖచ్చితంగా 24 గంటల సర్వీస్ చేసేలా తక్షణమే చర్యలు చేపడతామని అన్నారు.ప్రతీ పేదవాడికి కార్పొరేట్ కన్నా గొప్ప వైద్యం అందిస్తామని ప్రజలు నమ్మకంగా ప్రభుత్వ దవాఖానలో సేవలు వినియోగించుకోవాలని కూడా అన్నారు.రాష్ట్రములో ఆరోగ్య జిల్లాగా సిద్దిపేటను ఉంచడమే నా ముందున్న ప్రధాన ఎజెండా అని నా సొంతూరు కూడా సిద్దిపేటనే అని ఇకపై ఆర్ ఎం పి లు ప్రాథమిక చికిత్సకే పరిమితం కావాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, మర్కుక్ పి హెచ్ సీ డాక్టర్స్ దీప,డాక్టర్ శ్రీనివాస్,ఆశా కార్యకర్తలు,మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నా భూమి నాకు పట్టా చేయగలరు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పాకాల పోశయ్య కొన్నే గ్రామానికి చెందిన,నేను 60 సంవత్సరాల నుంచి 161 ,162 సర్వే నంబర్లు వ్యవసాయ నిమిత్తం కందులు జొన్నలు ఉలువలు వేసుకొని నా కుటుంబాన్ని పోషించుకునే వాన్ని అని నేను నా జాగా నాలుగు ఎకరాల భూమిని పాసుబుక్ చేయమని ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ వందలసార్లు తిరిగాను అయినా ఫలితం లేకుండా పోయింది గతంలో కూడా నేను అప్పటి వీఆర్వోను కలుస్తే 4 లక్షలు ఇవ్వమని అన్నాడు ఆ సోమత లేక అనేకసార్లు మండల ఆఫీసులో అప్లికేషన్లు పెట్టుకున్నాను అయినా ఏ ఒక్క ఆఫీసరు నా దగ్గర ఉన్నటువంటి పేపర్లు తీసుకున్నారు తప్ప వాళ్లు నాకు న్యాయం చేయలేదు నేను మీ సేవలో సాదా బై నామ లో కూడా అప్లై చేసుకున్నాను అయినా గత ప్రభుత్వం నాకు పాస్ బుక్ మంజూరు చేయలేదు ఈమధ్య నా జాగాలో ఖానీలు పాతకున్నారు వారిని ఎందుకు పాదుకున్నామని అడుగుతే ట్రాక్టర్ పెట్టి చంపుతామని బెదిరించి కనీలు పాతకున్నారు ఎవరికి చెప్పలేక ప్రాణాలు పోతాయని భయంతో ప్రభుత్వం ద్వారా అయినా నాకు న్యాయం చేకూరుస్తారని నాలుగు ఎకరాలు ల్యాండ్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ దాకా కాలినడకన వెళ్లి ఎమ్మార్వో కు ఫిర్యాదు చేస్తానని అన్నారు.

# షాట్ పుట్ లో సిల్వర్ మెడల్ బత్తుల శ్రీను క్రీడాకారునికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్



మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

ఖమ్మం నగరం లోని 51 వ డివిజన్ ప్రాంత నివాసి బత్తుల శ్రీను బెంగుళూర్ లో శ్రికంటిరవా అథ్లెటిక్ స్టేడియంలో 2024 మార్చి 24 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు జరిగిన 6 ఇండియన్ ఓపెన్ పారా అథ్లెటిక్ ఛాంపియన్షిప్ - 2024 పోటీలలో పాల్గొనడానికి ఆర్థిక సహాయం కోసం డాక్టర్ తుమ్మల యుగంధర్ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి తగిన సహాయం చేసి విజయం తో తిరిగి రా అని ఆశీర్వదించారు..ఐతే బత్తుల శ్రీను ఆ పోటీలలో %ఖీ% -35 విభాగం లో షాట్ పుట్ లో సిల్వర్ మెడల్ సాధించారు... తన విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ వారికీ అభినందనలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ నాయకులు,మంగీలాల్ చౌహాన్ పొల్లూరి రమేష్,సూర్య కుమార్ బంటు చరణ్, రామ్ రెడ్డి. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రోత్సహిస్తున్నారని సందర్భంగా తెలియజేశారు.

# ఉపాధి హామీ విజేతలకు ఘన సన్మానం

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 27

ఉన్న ఊరిలోనే ఉపాధిహామీ లో పనిచేసి ఈ ఆర్థిక సంవత్సరంలో తమ హక్కును సంపూర్ణంగా ఉపయోగించుకొని 100 రోజులుగా పూర్తి చేసుకున్న పంబాల ఏల్లవ్వ,శ్రీరసాగర్ కనుకలక్ష్మీ,కప్ప బిచ్చవ్వ,బరిగెల సుగుణ లను అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం హక్కులు,చట్టాలు సంక్షేమ పథకాల రాష్ట్ర సదస్సులో బుధవారం నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదు లో ఘనంగా సన్మానించి ప్రతి మహిళ తమ,తమ హక్కులను ఉపయోగించుకొని శ్రామికరంగంలో రాణించాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గజ్వేల్ మండలంలో ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా జాబ్ కార్డుకు ఉన్న అన్ని పనిదినాలను పూర్తి చేసుకొని మిగిత కూలీలకు అదర్శంగా నిలిచి గజ్వేల్ మండల్ లో ఎక్కువ 100 రోజులు పని పూర్తి చేసుకున్న సింగాటం గ్రామ ఉపాధి హామీ కూలీలు మిగితవారికి అదర్శమన్నారు.సింగాటంలో 409 జాబ్ కార్డలకు గాను క్రియాశీలకంగా 276 జాబ్ కార్డులున్నయన్నారు. 770 ఉపాధి హామీ కూలీలకు గాను 487 క్రియాశీలకంగా పనిచేసే కులీలున్నయన్నారు.ఈ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 209 జాబ్ కార్డు కుటుంబాలు 323 కూలీలు పనిచేస్తే 28 కుటుంబాలు మండలంలో మెజారిటీ గా 100 పూర్తి చేసుకున్న కుటుంబాలు సింగాటంలో ఉన్నందున కూలీలకు ఘనంగా సన్మానమందుకొని మిగిత గ్రామాలకు అదర్షంగా నిలచరన్నారు.

# ఓటు హక్కు -ప్రజల హక్కు

మన సాక్షి గొంతుక :చేవెళ్ల

మొయినాబాద్ /రూరల్ తెలంగాణ లో 17 స్థానాలకు పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నవేళ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు ని వినియోగించుకోవాలి ,అలాగే భారత దేశం అభివృద్ధి దిశగా ప్రయాణించాలంటే ఓటే కీలకంగా వ్యవహరిస్తుంది .ముక్యంగా ప్రజాస్వామ్యం లో ఓటు ను వినియోగించుకుంటేనే మన హక్కులకీ పోరాడే శక్తి వస్తుంది అని,బీసా యాదగిరి ముదిరాజ్. హిమాయత్ నగర్ గ్రామ ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షులు!

# రైస్ మిల్‌పై చర్యలు తీసుకోవాలి

### ప్రమాదాలకు బాటలు వేస్తున్న రైస్ మిల్



మన సాక్షి గొంతుక మార్చి 27(చెన్నూరు)

చెన్నూరు మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఓ రైస్ మిల్ ప్రమాదాలకు బాటలు వేస్తుంది రోడ్డుకు అనుకొనే నిర్వహిస్తున్న రైస్ మిల్ పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా మిల్లు నుండి వెలువడే ఉనక రోడ్డుపై వెళ్తున్న వాహనదారుల కళ్ళలో పడుతుండగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రైస్ మిల్ నుండి వెలువడుతున్న ఉనక వాహనదారుల కళ్ళలో పడడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నట్లు సంబంధిత అధికారులకు స్థానికులు పలుమార్లు పిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు రోడ్డుకు నిర్ణీత దూరంలో రైస్ మిల్లును ఏర్పాటు చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ అట్టి నిబంధనను తుంగలో తొక్కి కొంత రోడ్డు స్థలాన్ని ఆక్రమించి రైస్ మిల్లు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రావస్థను వీడి నిర్లక్ష్యంగా నిర్వహించే రైస్ మిల్లుపై చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి

### జనసేన పార్టీ సీనియర్ నాయకులు.. చందు నాయక్



మన సాక్షి గొంతుక మార్చి 27 దేవరకొండ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్లగొండ

దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నేలకు ఒక ప్రాణాలు గాల్లో గలుస్తున్నాయి అందులో దేవరకొండ నియోజకవర్గం గిరిజన లంబాడి ప్రాంతం గర్భిణీ స్త్రీలను సీరియస్ అయ్యేంతవరకు పట్టించుకోకపోవడం సీరియస్ అయిన తర్వాత ప్రైవేట్ హాస్పిటల్లో చూపించుకోకపోతే నల్గొండ హైదరాబాద్ కు పంపియడం మార్గమధ్యలో నిండు ప్రాణాలు పోవడం జరుగుతుంది మొన్న ఆదివారం రోజున ఆరోగ్యంతో ఉన్న సాలి గర్భవతి పండంటి బిడ్డను జన్మనిచ్చి సంతోషంగా ఉండాల్సిన సమయంలో కడుపునొప్పి ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే తనకు డాక్టర్లు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యం వహించడం ఆ గర్భిణికి మహిళకి ఫిట్స్ రావడంతో హైదరాబాద్ పంపడం జరిగింది మార్గమధ్యలో మల్లేపల్లి దాటగానే ప్రాణము వదిలేసింది ప్రభుత్వ ఆసుపత్రిలో పురుగుల మందు తాగి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ప్రాణంతో బయట పడతామని నమ్మకం లేకుండా పోయింది అధికారులు పర్యటించే సమయంలో పూలతో డెకరేషన్తో ఆరాటాలతో హంగామా చేస్తారు తప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎమర్జెన్సీతో సరిపడా సదుపాయాలు లేకపోవడంతో గిరిజన లంబాడి పేద బిడ్డలు ప్రైవేట్ హాస్పిటల్ లో చూపిచ్చుకోలేక గిరిజన ప్రజలు లబోదిబో అంటూ ప్రాణాలు కోల్పోతున్నారు తప్ప ప్రాణాలు కాపాడడం లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరం సర్ది చిన్న చిన్న వాటికే పరిమితం ఏదైనా టైఫాయిడ్ మలేరియా డెంగు లాంటివి వస్తే మాత్రం ప్రైవేట్ తప్పడం లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు నామమాత్రంగానే పనిచేస్తున్నారు కనుక పై అధికారులు చొరవ తీసుకొని వస్తున్న నిధులు ఏంటి ఉండాల్సిన సదుపాయాలు ఉండే విధంగా వచ్చే రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నయమయ్యే విధంగా అధికారులు పట్టించుకోవాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ అన్నారు

# గత ప్రభుత్వ వైఫల్యమే రైతు మృతికి కారణం








## – రఘుపతి కుటుంబ సభ్యులనీ పరామర్శ
## – జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి

**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి రఘుపతి కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమన్ అనే వ్యక్తి తప్పుడు సలహా ఇచ్చి సుమారు 6.50 లక్షలు డిమాండ్ చేసి నాలుగున్నర తీసుకొని ఆ పని చేయకపోవడం వల్ల అప్పుల బాధ తట్టుకోలేక రఘుపతి ఆత్మహత్య చేసుకున్నాడు.దీనికి కారణం బచ్చన్నపేట తాసిల్దార్ ఆఫీస్ లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ సుమన్ అనే వ్యక్తి తప్పుడు సలహా వల్ల చనిపోయాడు,కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు,ఇది జరిగే 06 రోజులు అవుతుంది . బిఆర్ఎస్ నాయకులు మతి లేని మాటలు మాట్లాడుతున్నారు, గత పది ఏళ్లలో పరిపాలనలో ఉండి అవినీతికి పాల్పడి తప్పుడు మాటలుమాట్లాడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి సరైన ప్రతిఫలం చేయనందున రైతు ఆత్మహత్య చేసుకున్నాడు అని మాట్లాడటం సరైంది కాదని,బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఈ రైతుకు అన్యాయం జరిగిందిఅని, రైతు కుటుంబాన్ని ఏవిధంగా ఆదుకుంటారో బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి తెలపాలని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం మొత్తం చేసిన అవినీతి మొత్తం బయటపడుతుంది అని, వారు తెలంగాణను దోచుకున్నారు అని ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోవాలి అని హెచ్చరించారు. ఇకముందు ఇలాంటి మాటలు మాట్లాడితే ఊరుకోం అని,పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆస్తుల మీద హైకోర్టులో పిటిషన్ వేశాను వాస్తవం ప్రజలకు తెలుస్తది,ప్రజలే గుణపాఠం చెప్తారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రైతు కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట కాంగ్రెస్ మండల ఇంచార్జ్ నూకల బాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ఎండి మసూద్ ,అల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్, మాస పేట రవీందర్ రెడ్డి, మేకల రాజు ,జంగిటి నరేష్, దిడిగా రమేష్, పలు గ్రామ శాఖ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

## – త్వరలోనే ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కరిస్తాం
## – ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి



**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 27**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని పిఆర్టియు వర్గల్ మండల శాఖ ఆధ్వర్యంలో వర్గల్ మండలంలో 34 సంవత్సరాలు పనిచేసిన ఓఎస్ లిల్లీ ఎస్జీటీ ఎంపీపీ ఎస్ శేర్ పల్లి ఉద్యోగ విరమణ అభినందన సభ వర్గల్ చౌరస్తాలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి వర్గల్ మండల శాఖ అధ్యక్షులు ఎం భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించగా మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని,భావి భారత పౌరులను తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే దేశం పురోభివృద్ధి చెందుతుందని శ్రీమతి లిల్లీ మేడం వర్గల్ మండలంలో 34 సంవత్సరాలు ఒకే మండలంలో పనిచేయడం గర్వకారణమని అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొందిందని రఘోత్తంరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ఎన్నికల కోడు ముగియగానే ముఖ్యమంత్రి తో ఉపాధ్యాయుల పెండింగ్ డిఏలు పెండింగ్ బిల్స్ పిఆర్సి తదితర అంశాల గురించి చర్చించి అన్ని సమస్యలు పరిష్కరింప చేస్తామని తెలిపారు.ప్రభుత్వ విద్యారంగంలో రానున్న కాలంలో పెను మార్పులు జరగబోతున్నాయని ఉపాధ్యాయులు టెక్నాలజీకి అనుగు ణంగా అప్డేట్ కావాలని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పిఆర్టియు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు ఇంద్రసేనారెడ్డి,మండల విద్యాధికారిని కే.సునీత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనకరాజు, కృష్ణ,సౌజన్య జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పంతం వెంకట రాజం,రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తిరుపతిరెడ్డి, శ్రీధర్ రెడ్డి,మండల బాధ్యులు దారా శ్రీనివాస్, గాయత్రి,రజిని, గజ్వేల్ డివిజన్లోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాధ్యులు వర్గల్ మండల ఉపాధ్యాయులు లిల్లీ మేడం బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో లిల్లీ మేడం దంపతులను ఘనంగా సన్మానించారు.

# తప్పుడు ప్రకటనలో తప్పుదోవ పట్టిస్తున్నారు

## – పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల భవాని ధ్వజం

**మన సాక్షి గొంతుక మార్చి 27(చెన్నూరు)**



చెన్నూరు పాత్రికేయులకు తప్పుడు పత్రికా ప్రకటనలు అందిస్తూ పాత్రికేయులను పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్న వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది ఐదు రోజుల క్రితం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేయగా ఎనిమిది మంది మహిళలపై కేసు నమోదు చేసి స్థానిక తహసీల్దార్ ఎదుట 5లక్షల పూచికత్తుతో బైండొవర్ చేసినట్లు సిఐ పత్రికా ప్రకటన విడుదల చేశారు అని ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిరసన వ్యక్తం చేసినందుకు కేసు నమోదు చేసినప్పటికీ వారిని తహసీల్దార్ ఎదుట బైండొవర్ చేయలేదని నిరసనలో పాల్గొన్న బాధిత మహిళ పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల భవాని పేర్కొనగా తప్పుడు పత్రికా ప్రకటనల ఉదంతం వెలుగులోకి వచ్చింది అని త్రాగునీటి వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తే త్రాగునీటి సమస్య తీర్చకపోగా ఎమ్మెల్యే తమపై అక్రమ కేసులు నమోదు చేయించి బోగస్ బైండొవర్ పత్రికా ప్రకటనలు విడుదల చేసారని ఆమె ఆరోపించారు ఇప్పయికైనా పాత్రికేయులకు తప్పుడు పత్రికా ప్రకటనలు ఇవ్వడం మాని అధికార పార్టీ నాయకుల మన్ననలు పొందెందుకు అమాయకులపై తప్పుడు కేసులు బణాయిస్తూ తలవంపులు తెచ్చుకోవద్దని పోలీసులకు ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపినాథ్ చెన్నూరు డివిజన్ అధ్యక్షుడు మాసాని రమేష్ పాల్గొన్నారు.




**జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద బుధవారం ఉదయం పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటుహక్కు పొందాలని,బాధ్యతతో వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించిన స్వీప్ ర్యాలీ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్డిఓ కొమరయ్య, ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు..**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

# బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు భారీ మెజార్టీతో గెలవాలని గజ్వేల్ లో ప్రత్యేక పూజలు



**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 27**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ మాధవనేని రఘునందన్ రావు భారీ మెజార్టీతో గెలువాలని బుధవారం రోజు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని 16 వ. వార్డులోని బూతు నం 208 లో గల శ్రీ పార్థివేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రఘునందన్ ను గెలుపే లక్ష్యంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు నేమూరి ఆంజనేయులు గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్,బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు,సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్,కోదండం, శ్రీనివాస్ రెడ్డి,మామిండ్ల నాగు ముదిరాజ్,బీజేపీ సిద్దిపేట జిల్లా ఎస్ సి మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, కొలుపుల నరేందర్,ఐల మహేందర్,వడ్డేపల్లి ప్రసాద్, నాయిని సందీప్,ఆర్ కె యాదవ్,మహేష్ చారి మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ కన్వీనర్ పొన్నామోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన శంషాబాద్ లో రాజేంద్రనగర్ అసెంబ్లీ కోర్ కమిటీ సమావేశం

## ముఖ్యఅతిథిగా బొక్క నరసింహారెడ్డి కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర, ఈ నెల 28 మార్చి2024, ఉదయం శంషాబాద్ మండలం నర్కుడ గ్రామం అమ్మపల్లి టెంపుల్ నుండి యాత్ర ప్రారంభం, జరుగుతుంది ఈ యాత్ర మొత్తం పార్లమెంటులో ఉంటుంది యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రేపటి ఈ యాత్ర ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయుటకు సన్నాహక సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బొక్క నరసింహారెడ్డి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, విచ్చేశారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్ టి అంజన్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాసరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నందకిషోర్ వి చంద్రయ్య దేవేందర్ భాస్కర్ రెడ్డి నాన్న వాళ్ళ కుమారి యాదవ్ శంకరప్ప సర్పంచ్ సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించుకుంటాం

## జితేందర్ శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు

**మన సాక్షి శంషాబాద్**

శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు జితేందర్ మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో 400 పైగా ఎంపి స్థానాలు గెలుచుకొని మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని, చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల గడ్డపై బీజేపీ, అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని జితేందర్ శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలియజేశారు.

# అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఐస్ ప్యాక్స్,ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉండాలి

### జిల్లాలో తాగునీరుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఐస్ ప్యాక్స్,ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హీట్ స్ట్రోక్ పై జిల్లాస్థాయిలో కో–ఆర్డినేషన్ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పీహెచ్సీల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తర్మోమీటర్లు,మందులు, ఫ్లూయిడ్స్,ఐస్ ప్యాక్స్,బీపీ ఆపరేటర్స్,అంబులెన్స్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు.చిన్నారులు, గర్భిణీల దృష్ట్యా ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో,పబ్లిక్ స్థలాల్లో తప్పనిసరిగా తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు.అదే విధంగా ఎండ వేడి కలగకుండా హమాలీలకు క్యాప్ లు,క్లాత్ లు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.జిల్లాలో వడగాలులతో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.హీట్ స్ట్రోక్ పై



అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి దామోదర్ రెడ్డి,డీఏవో వినోద్ కుమార్,డీపీవో రంగాచారి,డీసీఎస్ఓ రోజా రాణి, డీడబ్ల్యూఓ జయంతి,డీఈఓ రాము,వివిధ శాఖల సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటాల బహుకరణ

### 100 అంబేద్కర్ చిత్రపటాలను కీసర మండల అంబేద్కర్ సంఘానికి అందించిన బక్కని నర్సింగ్ రావు



**మన సాక్షి గొంతుక కీసర మండలం మార్చి 27:**
కీసర మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం నిర్వహిస్తున్న వారంవారం జ్ఞానమల కార్యాక్రమం నిరంతరాయంగా 113 వారాలు పూర్తిచేసుకుని విజయ వంతంగా ముందుకుపోతున్న బృహత్కార్యానికి,ముఖ్య అతిధులకు అంబేద్కర్ గారి చిత్రపటాన్ని 100 అంబేద్కర్ చిత్రపటాలను కీసర మండల అంబేద్కర్ సంఘానికి బుధవారం అందించడం జరిగింది.అంతకుముందు మండల అధ్యక్షుని సూచన మేరకు చిర్యాల గ్రామ నివాసులు బక్కని నర్సింగ్ రావ్ (అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు) 100 అంబేద్కర్ చిత్రపటాలను కీసర మండల అంబేద్కర్ సంఘానికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ మాట్లాడుతూ రానున్న రోజులలో సంఘానికి సహాయసహకారాలు అందించాలని కోరారు.ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా వుంటూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లవసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బక్కని కుమార్,కోశాధికారి కానుకుంట శ్యామ్,సంయుక్త కార్యదర్శులు కంచెమిది సంతోష్, మొరుగు నవీన్, బత్తుల ఆంజనేయులు,గంగి ఆంజనేయులు,వేణుగోపాల్ మరియు కట్ట శంకరయ్యలు పాల్గొన్నారు.

## కీర్తి శేషులు ఆర్టిస్ట్ కొత్త బాబురావు జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నీ

### గజ్వేల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం





**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 27**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుధవారం కీర్తి శేషులు ఆర్టిస్ట్ కొత్త బాబురావు జ్ఞాపకార్థం జి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గజ్వేల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ గజ్వేల్ లో ప్రముఖ ఆర్టిస్టుగా సేవలందించిన కీర్తిశేషులు కొత్త బాబురావు జ్ఞాపకార్థం స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు ప్రారంభించడం జరిగిందని,దాదాపు 24 క్రికెట్ జట్లు ఈ టోర్నమెంట్ లో ఆడనున్నారని మొదటిరోజు తునికి వర్సెస్ మర్కుక్,మరియు మీనాజిపెట్ వర్సెస్ జగదేవపూర్ క్రికెట్ జట్లు తలపడ్డాయి అని దాదాపు ఒక నెల జరిగే క్రికెట్ టోర్నీ క్రీడాకారులను అలరించనుందని అన్నారు ఈ కార్యక్రమంలో నికేష్,సింధు,దయానంద రెడ్డి, షేర్ల భాస్కర్,కొల్ల శ్రీనివాస్,వెంకటేష్,ఖాజా పాషా,రాజు,మహేష్,క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలపై తక్షణం స్పందించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**





గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సమీక్షిస్తూ ఉపాధి హామీ పనులు,స్కూలు యూనిఫామ్స్,ఎస్.బి.ఎం వంటి పథకాలు మంజూరైన పనుల పురోగతి వంటి పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,పని చేయని బోర్వెల్స్ లను మరమ్మతులు చేపించాలన్నారు.ప్రైవేట్ బావులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.నర్మెట్ట, పాలకుర్తి, దేవరుప్పుల,తరిగొప్పుల మండలాలపై దృష్టి పెట్టాలన్నారు.మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలని త్రాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్డిఎఫ్ నిధుల క్రింద నియోజకవర్గానికి త్రాగునీటి వనరుల కొరకు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఉపాధి హామీ పనులపై మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి 200 మంది కూలీలు పాల్గొనేలా ఈజీఎస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.కూలి పనులలో పాల్గొంటున్న ఎస్సీ ఎస్టీ కూలీల సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.స్కూలు యూనిఫామ్ గన్ పూర్ స్టేషన్లో 5600 మంది ఉన్నారని వారందరికీ కొలతలు త్వరితగతిని తీసుకొని స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు అందజేయాలన్నారు.గ్రామస్థాయిలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్స్,స్మశాన వాటికలు, సెగ్రిగేషన్ షెడ్స్, నర్సరీలు, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలను ప్రతి బుధవారం పంచాయతీ సెక్రటరీలు తప్పనిసరిగా పర్యవేక్షణ చేసి నివేదికలు అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,జడ్పీ సీఈవో అనిల్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి,డిఆర్డిఏ పి.డి మొగులప్ప,మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ యూనివర్సిటీలో హైకోర్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని అడ్డుకుంటారని ఏబీవీపీ నాయకులను అరెస్టు చేసి ఆర్.జి ఐ పోలీస్ స్టేషన్కు తరలింపు

### రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టును ఖండించిన ఏబీవీపీ శంషాబాద్ జిల్లా కన్వీనర్ చాకలి మహేష్ స్టేట్ ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ కోటి ప్రదీప్



**మన సాక్షి గొంతుక /:మార్చి 27(రాజేంద్ర నగర్)లి**
అగ్రికల్చర్ యూనివర్సిటీలో శంకుస్థాపన కార్యక్రమాన్ని అడ్డుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం బయపడి ముందస్తు అరెస్టు చేయడాని తీవ్రంగా ఖండిస్తాఉంది. ఏబీవీపీ విద్యార్థులకు న్యాయం కావాలని పోరాడితే ముందస్తుగా అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని ప్రభుత్వాలు మారుతున్న ముందస్తు అరెస్టులు మారడం లేదని డిమాండ్ చేశారు విద్యార్థులపై ఎంత శ్రద్ధ ఉందనేది అర్థమవుతుందని తెలిపారు . శంషాబాద్ జిల్లా కన్వీనర్ మహేష్, స్టేట్ ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ కోటి ప్రదీప్ ను ముందస్తు అరెస్టు చేసి ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ జిల్లా కన్వీనర్ చాకలి మహేష్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం నాశనానికి కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేయబోతుందని అయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా గడవకముందే ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అస్తిత్వం దెబ్బతినేలా ,యూనివర్సిటీ మనుగడ కోల్పోయేలా యూనివర్సిటీ పై వివక్షత చూపుతూ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కి సంబంధించిన 100 ఎకరాల భూమిని హైకోర్టు నూతన భవనానికి కేటాయిస్తూ జీవో నెంబర్ 55 ను విడుదల చేసింది.హైకోర్టు నూతన భవనానికి కేటాయించినటువంటి యూనివర్సిటీ భూమి బయోడైవర్సిటీ పార్కుకు సంబంధించినదని ,వందల రకాల జంతు మరియు పక్షి జాతులు,ఔషధ వృక్ష జాతులు ,కొన్ని లక్షల వృక్ష సంపద కలిగి ఉండి విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడుతూ రైతన్నలకు చేయూతగా ఉన్నటువంటి ప్రదేశాన్ని చరిచి వేయడం సరికాదని విద్యార్థులకే కాదు రైతన్నలకు కూడా అన్యాయం చేస్తున్నట్టై అని 55 జీవోని వెనుకకు తీసుకొని హైకోర్టు నూతన భవనా వేరొక చోట భూమి కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనవరి మాసం నుండి ఏబీవీపీ అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా కూడా యావత్ విద్యార్థి లోకం మరియు ఎంతోమంది న్యాయవాదులు ప్రతిపక్షాలు ఇది సరైన నిర్ణయం కాదని ప్రభుత్వానికి విన్నపించుకున్న కూడా తమకేమీ పట్టదు అన్నట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రి దొంగ చాటుగా యూనివర్సిటీ భూమిని అన్యక్రాంతం చేసి నేడు శంకుస్థాపనకు సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారిన విద్యాసంస్థల భూకబ్జాలు ఆగడం లేదని,ముఖ్యంగా ఉద్యమ కేంద్రాల అయినటువంటి ఎంతోమంది పేద బిడ్డలకు జీవితానిచ్చే విశ్వవిద్యాలయాల భూములు ఆక్రమించడం సిగ్గుచేటని అన్నారు.విశ్వవిద్యాలయాలు అస్తిత్వాన్ని కోల్పోతే విద్య మనుగడే కోల్పోతుందని, తెలంగాణ పేద విద్యార్థులకు అండగా ఉండవలసిన ప్రభుత్వాలు యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ విద్యార్థి లోకానికి తెలంగాణ సమాజానికి తీరని అన్యాయం చేస్తుందని అన్నారు.సమాజంలో ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయస్థానానికి వెళ్లి న్యాయం కోసం పోరాడుతారు కానీ న్యాయ స్థానమే విద్యార్థులకు అన్యాయం చేసే దిశగా కొంతమంది న్యాయమూర్తులు తీసుకున్న నిర్ణయం వల్ల జరిగిన అన్యాయాన్ని ఏ న్యాయస్థానానికి వెళ్లి న్యాయం చేయాలని కోరాలి అన్నారు.ప్రభుత్వాలు తమ మెప్పుకోసం,తమ స్వలబ్ధికోసం,రియల్ ఎస్టేట్ దందాల కోసం పేద విద్యార్థుల జీవితాలను బలి చేస్తుందని మండిపడ్డారు.ప్రభుత్వం తీసుకున్న ఇటువంటి నిర్ణయం న్యాయ వ్యవస్థను చెప్పు చేతుల్లో పెట్టుకోవడానిక అని ప్రశ్నించారు.అక్రమంగా ప్రభుత్వం దొంగల్ల ప్రవర్తిస్తూ అర్ధరాత్రి పనులు ప్రారంభించడం ప్రభుత్వం యొక్క చెడు నిర్ణయానికి నిదర్శనం,ఎక్కడ విద్యార్థులు విద్యార్థి సంఘాలు అడ్డుకుంటాయో అనే భయంతో భారీ ఎత్తున పోలీస్ లను మోహరించి విద్వంసం చేస్తు అడ్డుకుంటున్న విద్యార్థుల బెదిరించి ముందస్తురస్తులు చేయడం సిగ్గుచేటని,ఇది అన్యాయాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడమే అని అన్నారు.హై కోర్ట్ బిల్డింగ్ కమిటీ ఇంత వరకు షిఫ్టింగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వక ముందే అత్యుచాహం చూపుతూ శంకుస్థాపన కు వచ్చే హై కోర్ట్, సుప్రీం కోర్టు జడ్జి లకు అక్కడ ఎటువంటి ఉద్యాన వనం లేదు అని చుపెట్టలనే ప్రయత్నం చేస్తున్న అవినీతి అధికారులు. ఎలక్షన్ రూల్స్ పాటించకుండా ఎలక్షన్ కోడ్ వచ్చిన తర్వాత హైకోర్టు నూతన భవన నిర్మాణానికి అక్రమంగా విశ్వవిద్యాలయ భూమిని ధ్వంసం చేయడానికి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం.శంకుస్థాపనను అడ్డుకుంటామని ఏబీవీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ లెక్కచేయకుండా శంకుస్థాపన చేయడానికి సిద్ధమైందని దీనిని ఏబీపీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలి

### విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు
### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం
### ఎస్ఎఫ్ఐ జనగామ మండల కమిటీ ఎన్నిక

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**




పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలని ఎస్.ఎఫ్.ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం అన్నారు.బుదవారం జరిగిన భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)జనగామ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యారంగం,విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు చేస్తుందని అన్నారు.ఐటిఐ చేస్తున్న విద్యార్థులకు కోర్స్ అయిపోయిన వెంటనే స్థానిక పరిశ్రమలలో అప్రెంటిస్,ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పెరిగిన ధరల కనుగుణంగా విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలని అన్నారు.ఐటిఐ కళాశాలకు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలని కమిటీ తీర్మానం చేయడం జరిగిందన్నారు.విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచాలని తీర్మానాలు చేయడం జరిగిందన్నారు.భవిష్యత్తులో విద్యార్థులను ఐక్యం చేసి విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామని అన్నారు

**జనగామ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక .......**

ఈ సందర్బంగా జనగామ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడుగా మనోజ్,కార్యదర్శిగా ఆర్యా,ఉపాధ్యక్షులుగా సుమ,నాగరాజు,వినయ్,సహాయ కార్యదర్శిగా మౌనిక మరియు సైదలను,కమిటీ సభ్యులుగా రాజు,పల్లవి, మోహన్,రాకేష్,సాగర్ లను ఎన్నుకున్నారు.

## వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



గడిచిన వర్షాకాలం 2023 – 24 సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి రైస్ మిల్లర్లతో వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు జిల్లాలో 2023 – 24 వానాకాలం సీఎంఆర్ లక్ష్యం 21 శాతంగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ సీజన్లో 80,864 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతైందన్నారు.ఇందులో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) 54,179 మెట్రిక్ టన్నులు కాగా 11,350 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తయిందని అన్నారు.మిగిలి ఉన్న ధాన్యం లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని మిల్లర్లను ఉద్దేశించి ఆదేశించారు.జిల్లాలో బాయిల్డ్,రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజూవారీ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఈ సీఎంఆర్ లక్ష్యాలపై ఎవరైనా మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజా రాణి, సివిల్ సప్లైస్ మేనేజర్ డీఎం ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా, మిల్లు అధ్యక్షులు బెల్దీ వెంకన్న, బజ్జురి జయ హరి, శ్రీధర్, తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# తెలంగాణలో జురాసిక్ పార్క్

## రాక్షస బల్లులు ఆవాసం



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** లక్షల సంవత్సరాలకు నిలయంగా, ప్రాచీన నాగరికతకు కేంద్ర బిందువుగా తెలంగాణ లోని అనేక ప్రాంతాలు పురావస్తు పరిశోధ నల్లో వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రాణహిత నదీ తీరం ప్రపంచంలోని ప్రాచీన చరిత్ర ప్రపంచాన్ని ఆలోచింపజేస్తోంది. ఈ తీర ప్రాంతాల్లో విదేశీయులు నిత్యం పరిశో ధనలు చేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర పురావస్తు శాఖ అనుమతితో అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఈజిప్టు దేశాల చరిత్ర పరి శోధకులు ఈ ప్రాంతాల్లో పరిశోధనలు చేసి జారాసిక్ యుగం నాటి చరిత్ర ఇక్కడ దాగి ఉందని నిర్ధారించారు.

**శిలాజాలల్లో ఎన్నో వెరైటీస్ లభ్యం..**

ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాలు రాక్షస బల్లులకు ఆవాసాలుగా ఉండేవని తెలుస్తోంది. చరిత్ర కారులు ఇక్కడ చేసిన పరిశోధన ఫలితంగానే 160 మిలియన్ల సంవత్సరాల క్రితం నాటి రాక్షస బల్లుల అవ శేషాలు ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతంలోని వేమనపల్లిలో కనుగొన్నారు. ఈ రాక్షస బల్లి కళేబరం ప్రస్తుతం బిర్లా సైన్స్ మ్యూజియంలో చూడవచ్చు. అయితే.. అంతకు పూర్వం నాటి ఆనవాళ్లు కూడా ఇక్కడ ఉన్నట్లు పురావస్తు పరిశోధకులు గుర్తించారు. తెలంగాణలోని కోటపల్లి, వేమ నపల్లి, నీల్వాయి, బొప్పారం, ఆసిఫాబాద్, మేడారం ప్రాంతాల్లో రాక్షస బల్లులు నడి యాడిన ప్రాంతాలు అనేకం ఉన్నట్లు చరిత్ర కారులు గుర్తించారు. రాక్షస బల్లుల భారీ ఎముకలు బొప్పారం ప్రాంతంలోని వ్యవసాయ బావుల దగ్గర బట్టలు ఉచికేం దుకు బండలుగా ఉపయోగిస్తున్నారు. ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాల్లో లక్షల సంవత్సరాల నాటి వృక్ష, జంతు శిలాజా లాలు లభ్యం అవుతున్నాయి. ఇక్కడ దొరికిన శిలాజాలాల్లో నత్తగుల్లలు, చేపలు, తాబేళ్లతో పాటు వృక్షశిలాజాలు ఉన్నట్లు చరిత్ర కారులు గుర్తించారు.

**ఆదిమానవుల అవశేషాలు..**

ప్రాణహిత నదీ ప్రాంతంలో లభించిన వృక్ష శిలాజాలాలపై లక్నోలోని బీర్బల్ సాహ్నీ ఇన్ స్టూట్ ఆఫ్ పేలియ సైన్స్ లో విస్తృతంగా పరి శోధనలు జరిగుతున్నాయి. ఈ ప్రాతంతా ల్లోనే జైన, బౌద్ధ స్థూపాలు, ఆదిమానవుల అవశేషాలు కూడా లభించాయి. ఇక్కడ ఫాజిల్ టూరిజంతో పాటు అడ్వెంచర్ టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర పర్యాటక శాఖ ప్రత్యేక డీపీఆర్ రూపొందించింది. మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాల్లోని రాక్షస బల్లుల శిలాజాలతో ఉభయ రాష్ట్రాల సరిహద్దుల్లో ప్రత్యేక పార్కు ఏర్పాటు చేసే ఆలోచనల్లో కేంద్ర పర్యాటక శాఖ ఉన్నట్లు సమాచారం. తొలుత ఇక్కడ ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ కాలంలో తలాయి గ్రామసరిహద్దుల్లో పురావస్తు పరి శోధనలు జరిపి జురాసిక్ యుగం నాటి అవ శేషాలను ప్రపంచానికి చాటారు.

### జురాసిక్ పార్క్ అభివృద్ధి కోసం ప్రణాళికలు

కేంద్ర రాష్ట్ర పురావస్తు శాఖ ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాల్లో విస్తృతంగా పరిశో ధనలు చేసి జురాసిక్ పార్క్ అభివృద్ధికోసం కేంద్రదానికి నివేదికలు పంపింది. అయితే.. రాష్ట్ర విభజన తర్వాత మారిన పరిస్థితుల్లో ఇది కాస్త లేట్ అయ్యింది. ఇటీవల కేంద్రపు రావస్తు శాఖ ఇక్కడ పరిశోధనలు చేసి నివేదిక రూపొందించింది. తెలంగాణలో రాక్షస బల్లులు సంచరించిన అనేక ప్రాంతాల్లో ప్రాణహిత పరివాహక ప్రాంతాలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. ఇక్కడ జురాసిక్ పార్క్ అభివృద్ధి చేస్తే ప్రపంచ దేశాలు ప్రాణహిత పరివాహక ప్రాంతం వైపు దృష్టి సారిస్తాయి. ఇప్పటికే ఈజిప్ట్ తదితర దేశాల పరిశోధ కులు ఇక్కడ పరిశోధనలు చేపట్టారు.

– ప్రొఫెసర్ చెన్నారెడ్డి, పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్



# రాములోరి కళ్యాణం

- ఒంటిమిట్ట రెడీ
- ఏప్రిల్ 16 నుంచి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు
- 17న శ్రీరామ నవమి పర్వదినం
- 22న సీతా రాముల కల్యాణోత్సవం
- 23న రథోత్సవం
- ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష
- టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలోని కోదండరామ స్వామి ఆలయంలో ఏప్రిల్‌లో బ్రహ్మోత్సవాలు జరగ నున్నాయి. ఏప్రిల్ 17 నుంచి 25వ తేదీ వరకూ ఒంటి మిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ఉంటాయ ని అధికారులు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22వ తేదీ సాయంత్రం 6.30నుంచి రాత్రి 8.30 గంటల వరకు సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం వెల్లడించారు.

**ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**

ఒంటిమిట్ట రాములవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ జేఈవో కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశిల్, జిల్లా యంత్రాంగంతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధి కారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా.. సమన్వ యంతో పనిచేయాలన్నారు. ఈ బ్రహ్మోత్సవాలను విజ యవంతం చేయాలన్నారు. ప్రధానంగా ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో.. ఎక్కడా మోడల్ కోడ్ ఉల్లంఘన జర గకుండా జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అదేశలు జారీ చేశారు. ఈ విషయంలో టీటీడీ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రత్యేక దృష్టి సారించా లని సూచించారు.

**ఏప్రిల్ 22న రాములోరి కల్యాణం..**

ఏప్రిల్ 22వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు సీఎం, గవర్నర్ తదితర ప్రముఖులు వచ్చే అవకాశం ఉంది. భ క్తులు పెద్ద ఎత్తున రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ మేరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళిక లతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేం దుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇన్‌చార్జిగా నియమిస్తామన్నారు. ప్రసాదాల కౌంటర్ల వద్ద ఎక్కడా జనం తొక్కిసలాట జరు గకుండా అధికారులు, పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలు..**

- ఏప్రిల్ 16న సాయంత్రం అంకురార్పణ
- 17వ తేదీన ఉదయం ధ్వజారోహణం (మీథున లగ్నం) సాయంత్రం శేష వాహన సేవ
- 18న ఉదయం వేణుగానాలంకారము, సాయంత్రం హంస వాహన సేవ
- 19న ఉదయం వటపత్రశాయి అలంకారము, సాయంత్రం సింహ వాహన సేవ
- 20న ఉదయం నవనీత కృష్ణాలంకారము, సాయంత్రం హనుమత్సేవ
- 21న ఉదయం మోహినీ అలంకారము, సాయంత్రం గరుడసేవ
- 22న ఉదయం శివధనుర్భంగాలంకారము, సాయంత్రం కళ్యాణోత్స వము(సా. 6.30 రా. 8.30) / గజవాహనము
- 23న ఉదయం రథోత్సవం
- 24న ఉదయం కాళీయమర్ధనాలంకారము, సాయంత్రం అశ్వవాహన సేవ
- 25న ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం
- 26న సాయంత్రం పుష్పయాగం

# ఉగాది మహోత్సవాలు



- శ్రీశైలంలో భారీ ఏర్పాట్లు
- 6వ తేదీ నుంచి ప్రారంభం
- 10 తేదీ వరకూ వివిధ కార్యక్రమాలు
- ఉగాది ఉత్సవాల సమయంలో అలంకార దర్శనం
- స్పర్స దర్శనాలు బంద్
- వెల్లడించిన ఆలయ అధికారులు

శ్రీశైలంలో ఏప్రిల్ ఆరో తేది నుంచి పదో తేది వరకు ఉగాది మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆలయ దేవస్థానం వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో కర్నాటక, మహారాష్ట్ర పాదయాత్ర భక్త బృందాలతో ఈవో పెద్దిరాజు సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు జర గబోయే మహోత్సవాల సమయంలో భక్తులందరికీ కేవలం అలంకార దర్శనం మాత్రమే ఉండనున్నట్లు తెలిపారు. ఇక ..భక్తుల సందర్శనార్థం బుధవారం నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు రోజుకు నాలుగు విడతలుగా స్వామివారి స్పర్శ దర్శ నానికి అవకాశం కల్పించనున్నట్లు ఈవో పేర్కొన్నారు. స్వామివారి స్పర్శదర్శనం కోసం వెళ్లే భక్తులకు రూ.500 టిక్కెట్టును ఒక్కొక్క విడతలో 1500 టిక్కెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉగాది ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీకి అనుగుణంగా క్షేత్రపరిధిలోని ఆలయంలోని ప్రదేశాలలో చలువపందిర్లు, మంచినీటి సౌకర్యం, శౌచాలయాలు, విద్యుత్ దీపాలు, వైద్యశిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

**స్వచ్ఛంద సేవకులకు పిలుపు**

ఉగాది ఉత్సవాల సమయంలో కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛంద సేవకుల సేవలను దేవస్థానం వినియోగించుకుంటుందని ఆలయ అధికారులు తెలిపారు. లాటరీ పద్ధతిలో స్వచ్ఛంద సేవా బృందాలకు ఆలయం, క్షేత్రపరిధిలోని ప్రదేశాలలో కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ స్వచ్ఛంద సేవకులు మార్చి 29 నుంచి ఏప్రిల్ పదో తేది వరకు ఈ సేవలను అందించాలన్నారు. స్వామివారి ఆలయం, ముఖ మండపం, నంది మండపం, ధ్వజస్తంభం, అమ్మవారి ఆలయం, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతిశీఘ్ర దర్శనం, ఉచిత క్యూలైన్, భక్తులు దర్శ నానికి వేచి ఉండే క్యూ కాంప్లెక్స్, పుష్కరిణి, గంగా భవానీ స్నాన ఘట్టాలు, పాతాళ గంగ, హఠకేశ్వరం, సాక్షి గణపతి, లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాలు, అన్నదానం, వైద్యశాల, వంటి తదితర ప్రాంతాల్లో సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు.

# తాళపత్ర పరిరక్షణ దేశ వ్యాప్తంగా జరగాలి

- సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్
- తిరుపతిలోని వేద విశ్వవిద్యాలయం సందర్శన
- తాళపత్ర గ్రంధాలను పరిశీలించిన సిజెఐ



**తిరుపతి (రాయలసీమ ప్రభన్యూస్ బ్యూరో )** వేల సంవత్సరాల క్రితమే మహర్షులు, పెద్దలు ఎంతో విజ్ఞానాన్ని, శాస్త్ర సాంకేతిక అంశాలను నిక్షిప్తం చేసిన తాళపత్రాలను పరిరక్షించే కృషి దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ్ అన్నారు. శ్రీ వేంక టేశ్వర వేద విశ్వవిద్యాలయంలో వేద, వేదాంగా, ఆగమ, పురాణ, ఇతిహాస, న్యాయ , దర్శనాలకు సంబంధించిన తాళపత్రాల సంరక్షణ, డిజిటలై జేషన్ ప్రక్రియ, వాటి ప్రచురణలను ఆయన ఈరోజు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అత్యంత పురాతన మైన తాళపత్ర గ్రంథాలను గొప్పగాపరిరక్షిస్తు న్నారని వేద విశ్వవిద్యాలయ నిర్వాహకులను ప్రశంసించారు.టీటీడీ ఇలాంటి వేద విశ్వవిద్యా లయాన్ని నడపటం, అందులో మన పురాతన సనాతన తాళపత్ర సంపదను సంరక్షించడం త నకు ఎంతో ఆనందం కలిగించిందని అన్నారు.

# మిస్ యూనివర్స్ పోటీలో సౌదీ సుందరీ!

## ఇస్లామిక్ దేశం సంచలన నిర్ణయం




సౌదీ అరేబియా అధికారికంగా 'మిస్ యూనివర్స్' పోటీలో భాగమైంది. ఇస్లామిక్ దేశం తరపున మొట్టమొదటి ప్రతినిధిగా రూమీ అల్ఖహ్తానీ చరిత్ర సృష్టించింది. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్ ఆధ్వర్యంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుడుతున్న సౌదీ అరేబియా మరో అడుగు ముందుకు వేసింది. 27 ఏళ్ల మోడల్ అయిన రూమీ అల్ఖహ్తానీ తన ఇన్‌స్టాగ్రామ్ లో అంతర్జాతీయ అందాల పోటీలో దేశం నుండి పాల్గొనే మొదటి మహిళ తానే అని తెలియజేశారు. మిస్ యూనివర్స్ పోటీలో సౌదీ అరేబియా పాల్గొనడం ఇదే తొలిసా రని రూమీ తెలిపారు.

**సౌదీ సంస్కృతి వారసత్వాన్ని చాటేందుకు..**

సౌదీ అరేబియా రాజధాని రియాద్‌కు చెందిన అల్ఖహ్తానీ కొన్ని వారాల క్రితం మలే షియాలో జరిగిన మిస్ అండ్ మిసెస్ గ్లోబల్ ఆసియన్‌లో ఇటీవల పాల్గొంది. "ప్రపంచ సంస్కృతుల గురించి తెలుసుకోవడం..సౌదీ సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రపంచా నికి చాటి చెప్పాలని అనుకుంటున్నాను" అని రూమీ అల్ఖహ్తానీ తెలిపారు. మిస్ సౌదీ అరేబియా కిరీటంతో పాటు, ఆమె మిస్ మిడిల్ ఈస్ట్ (సౌదీ అరేబియా), మిస్ అరబ్ వరల్డ్ పీస్ 2021, మిస్ ఉమెన్ (సౌదీ అరేబియా) టైటిళ్లను రూమీ ఇప్పటికే సొంతం చేసుకుంది. దేశానికి మిస్ యూనివర్స్ కిరీటం సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేసింది.



జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తో ఒంగోలు ఎంపీ, టీడీపీ నాయకులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి భేటీ అయ్యారు. మంగళగిరిలో బుధవారం ఒంగోలు నాయకుడు మాగుంట రాఘవ్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ ఈ భేటీలో పాల్గొన్నారు. తిరుపతి లోక్ సభ బీజేపీ అభ్యర్థి వరప్రసాద్ బుధవారం మధ్యాహ్నం పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు.




# ఒక వాలు చూపుతో..

జబర్దస్త్ కామెడీ షోతో సూపర్ పాపులారిటీ దక్కించుకుంది యాంకర్ అనసూయ. తన అందం, అభినయంతో తనదైన గుర్తింపు సంపాదించుకుంది. తెలుగు ప్రేక్షకుల మనుసుల్లో చెరగని ముద్ర వేసుకుంది. బుల్లితెర యాంకర్ గా కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు వరుస చిత్రాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తోంది. అయితే అనసూయ ఏం చేసినా స్పెషల్ గానే ఉంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటోంది అనసూయ. ఎప్పటికప్పుడు పలు విషయాల్లో ట్రెండ్ అవుతూనే ఉంటోంది. తనపై కామెంట్స్ చేసిన వారికి, ట్రోల్స్ చేసిన వారికి గట్టిగా కౌంటర్ ఇస్తుంటుంది. అసభ్యకరంగా మాట్లాడితే ఘాటుగా రియాక్ట్ అవుతుంటోంది. ఎవరు ఎలా ఉన్నా, తాను మాత్రం తగ్గేదేలే అంటూ ఒకానొక సందర్భంలో ఫైర్ అయింది. అలా తరచూ వార్తల్లో నిలుస్తూనే ఉంటోంది. సినిమాలతో సందడి చేస్తూనే సోషల్ మీడియాలో కూడా ఓ రేంజ్ లో అలరిస్తోంది అనసూయ. మోడ్రన్ అండ్ శారీ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. కుర్రకారును మైకం తెప్పిస్తోంది. పొట్టి డ్రెస్సులతో పాటు మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో గ్లామర్ షో చేస్తుంటోంది. తాజాగా ఆరెంజ్ కలర్ చీరకట్టులో పద్ధతిగా కనిపిస్తూనే నెట్టింట సెగలు పుట్టిస్తోంది అనసూయ. తన చురకత్తి లాంటి చూపులతో నెటిజన్లను తెగ ఎట్రాక్ట్ చేస్తోంది. బ్లూ కలర్ గ్లాసెస్ తో కవ్విస్తున్న అనసూయ లుక్స్ వేరే లెవల్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్యాప్షన్ అదిరిపోయిందని చెబుతున్నారు. లాస్ట్ పిక్ లో టేబుల్ పై కూర్చున్న అనసూయను లేడీ బాస్ తో పోల్చుతున్నారు. రౌడీ బేబీలా ఉన్నారంటూ పొగిడేస్తున్నారు. తమ కామెంట్లతో బ్యూటీని ఇంకాస్త ఎంకరేజ్ చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా అనసూయ కొత్త పిక్సే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అనసూయ చేతి నిండా సినిమాలతో బిజీ బిజీగా గడుపుతోంది. అల్లు అర్జున్ పుష్ప2లో లీడ్ రోల్ పోషిస్తోంది. దీంతో పాటు పలు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో కూడా యాక్ట్ చేస్తోంది. అనసూయ కాల్ షీట్స్ కోసం దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నారట. ఇటీవల రిలీజైన రజాకార్ సినిమాలో కూడా కనిపించింది అనసూయ. మరి వరుస చిత్రాలతో ఈ బ్యూటీ ఎలాంటి హిట్లు కొడుతుందో వేచి చూడాలి.

# గేమ్ చేంజర్.. సాంగ్ అదరహో

సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై జీ స్టూడియోస్ అసోసియేషన్‌లో నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని అన్‌కాంప్రమైజ్డ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తాజాగా 'జరగండి జరగండి' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. 'జెంటిల్ మేన్' నుంచి 2.0 వరకు శంకర్ ఒక్కో సినిమాను ఒక్కో విజువల్ వండర్ లా తెరకెక్కించి సౌతిండియన్ సినిమాలకు ఓ ప్రత్యేకతను తీసుకొచ్చిన డైరెక్టర్ శంకర్. ఆయన డైరెక్షన్‌లో రామ్ చరణ్ సినిమా చేస్తారనగానే మెగాభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. సినిమా అనౌన్స్‌మెంట్ రోజు నుంచే సినిమాపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. మూవీని సిల్వర్ స్క్రీన్‌పై ఎప్పుడెప్పుడు చూద్దామా అని అందరూ ఆతృతతో ఎదురు చూస్తున్నారు. గొప్ప సినిమాలను అందించాలనే తపనపడి, ఎంతటి రిస్క్ అయినా చేయటానికి సిద్ధపడే ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ తోడు కావటంతో 'గేమ్ ఛేంజర్' సినిమాను అందరి అంచనాలను మించేలా రూపొందిస్తున్నారు. ప్రతి ఫ్రేమ్‌ను అద్భుతం అని అందరూ మెచ్చుకోవాలనేలా సినిమాలు తీయటం శంకర్ అలవాటు. రామ్ చరణ్‌కి వరల్డ్ వైడ్‌గా ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని 'గేమ్ ఛేంజర్' సినిమాను తెరకెక్కిస్తున్నారు స్టార్ డైరెక్టర్. ఈ నేపథ్యంలో మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్.తమన్ సంగీత సారథ్యం అందిస్తోన్న 'గేమ్ ఛేంజర్' సినిమా నుంచి 'జరగండి.. జరగండి' అనే పాటను విడుదల చేశారు. ఈ పాటకు ప్రభుదేవా కొరియోగ్రఫీ అందించారు. నేడు 150 థియేటర్స్‌లో ఈ పాటను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. రామ్ చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సునీల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తిరుణ్ణావుకరుసు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. తెలుగు,తమిళ, హిందీ భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రాన్ని గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నారు.



# ఊరించకే అలా

వరుసగా కథానాయికలు వధువులుగా మారుతున్నారు. నచ్చినవాడిని పెళ్లాడేస్తున్నారు. కానీ చాలా కాలంగా తమన్నా పెళ్లి గురించి అడిగితే దాటవేస్తోంది. ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. తన ప్రియుడు విజయ్ వర్మతో డేట్ గురించి మాత్రమే మాట్లాడుతోంది కానీ, పెళ్లి గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. చూస్తుంటే ఇక తమన్నాకు కూడా లగ్గం పెట్టే సమయం ఆసన్నమైందని నెటిజనుల్లో గుసగుస ఆగడం లేదు. అయితే ఇంతలోనే ఒక సడెన్ ట్విస్ట్. తమన్నా వధువుగా మారింది. బ్రైడల్ దుస్తుల్లో ఫోటోషూట్ లో పాల్గొంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో దుమారం రేపుతున్నాయి. అయితే తమన్నా నిజంగానే పెళ్లికూతురు అవుతోందా? అంటూ అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమన్నా పెళ్లికూతురు అయిన మాట నిజమే కానీ, ఇది కేవలం డిజైనర్ షో కోసం మాత్రమే. ఇది కేవలం ఒక అందమైన డిజైనర్ ఫోటోషూట్. ప్రఖ్యాత డిజైనర్ రాహుల్ మిశ్రా రూపొందించిన బ్రైడల్ డిజైనర్ దుస్తుల్లో తమన్నా ముగ్ధ మనోహర రూపం కట్టి పడేస్తోంది. రకరకాల డిజైనర్ దుస్తుల్లో తమన్నా వధువు అవతార్ మతులు చెడగొడుతోంది. ఇందులో ఒక ఫోటోగ్రాఫ్ లో తమన్నా మత్స్యకన్య అవతారంలోను కనిపించింది. ఈ లుక్ నిజంగా స్టన్నింగ్. నేలమీదికి జాలువారుతూ పొడవాటి డిజైనర్ లెహంగాలో తమన్నా విరహాన్ని ప్రదర్శిస్తున్న మరో ఫోటోగ్రాఫ్ కూడా వేడి పెంచుతోంది. వీటికి భిన్నంగా బుట్ట బొమ్మ అవతారంలో భారీతనం నిండిన డిజైనర్ ఫ్లోరల్ టాప్ లోను తమన్నా ఎంతో అందంగా కనిపించింది. ఈ ఫోటోషూట్‌లో తమన్నా బెస్ట్ గెటప్స్ యూత్ ని ఆకర్షిస్తున్నాయి.



# ఈ వారం ఓటీటీలో సినిమాలు

డిజిటల్ స్ట్రీమింగ్ ఛానల్స్ ప్రతి వారం పోటీపడి మరి వినోదాన్ని అందిస్తున్నాయి. ఆడియన్స్ కూడా భాషలతో సంబంధం లేకుండా సినిమాలు, వెబ్ సిరీస్ లు ఇంట్లో కూర్చొని ఆశ్వాదిస్తున్నాయి. ఒకప్పుడు హిందీ సినిమాలు చూడాలంటే హిందీ ఛానల్స్ లో మాత్రమే సాధ్యం అయ్యేది. అయితే డిజిటల్ స్ట్రీమింగ్ యాప్స్ వచ్చాక అన్ని భాషలకి సంబందించిన కంటెంట్ ని ఒకే చోట చూడగలుగుతున్నాం. దీనికారణంగా ఓటీటీకి ఆడియన్స్ ఎక్కువగా ఎట్రాక్ట్ అవుతున్నారు. విజువల్ కంటెంట్ కి భాష అడ్డంకి కాదని అందరూ చెప్పే మాట ఇప్పుడు నిజమని అనిపిస్తుంది. ఓటీటీ ఛానల్స్ లో వెబ్ సిరీస్ లకి వస్తోన్న ఆదరణ భాష పరిమితులు దాటి ఉంటుంది. ప్రతి వారం లాగే ఈ వారం కూడా కొత్త కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు హాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు అన్ని డిజిటల్ స్ట్రీమింగ్ యాప్స్ లోకి అందుబాటులోకి వస్తున్నాయి. అవేంటో ఓ సారి చూసుకుంటే డిస్నీ హాట్ స్టార్ లో తమిళం నుంచి తెలుగులోకి డబ్ అయినా ట్రూ లవర్ మార్చి 27 నుంచి అందుబాటులోకి వచ్చింది. సూపర్ హిట్ మూవీ ప్రేమలు తెలుగు భాషలో మార్చి 29న రిలీజ్ కాబోతోంది. నెట్ ఫ్లిక్స్ లో సూపర్ స్టార్ రజినీకాంత్ లాల్ సలామ్ మార్చి 29 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. ఇన్ని రోజులు టీవీకి పరిమితం అయిన కపిల్ శర్మ ఇప్పుడు నెట్ ఫ్లిక్స్ కోసం ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో చేస్తున్నాడు. ఇది మార్చి 30 ప్రారంభం కాబోతోంది. అమెజాన్ ప్రైమ్ లో దీపక్ సరోజ్ లీడ్ రోల్ లో చేసిన సిద్దార్థ్ రాయ్ మూవీ మార్చి 29న రిలీజ్ కాబోతోంది. నవీన్ చంద్ర నటించిన ఇన్ స్పెక్టర్ రిషి వెబ్ సిరీస్ మార్చి 29న స్ట్రీమింగ్ అవ్వబోతోంది. ఆహా ఓటీటీలో తికమక తాండ అనే మూవీ మార్చి 25న రిలీజ్ అయ్యింది. కమెడియన్ హర్ష లీడ్ రోల్ చేసిన సుందరం మాస్టర్ మూవీ మార్చి 28న అందుబాటులోకి రానుంది. ఈటీవీ విన్ లో ఏం చేస్తున్నావ్ మూవీ మార్చి 28న రిలీజ్ అవుతోంది.

